ప్రజాశక్తి
మంగళవారం 8 ఆగస్టు 2023
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

సమస్యలు పరిష్కరించకుంటే...

తిరుగుబాటే...

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మున్సిపల్ కార్మికుల ధర్నాలు



బందరు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సోమవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ధర్నాలు నిర్వహించారు. ఆప్కాస్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని, కార్మికులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని, ఈ నెల 17లోపు స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఏ నిముషమైనా సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాలో వేలాది సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు. ధర్నానుద్దేశించి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



విజయవాడ ధర్నాలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు ఉమామహేశ్వరరావు తదితరులు

ఎన్‌సిహెచ్‌శ్రీనివాస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కమల, కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు మాట్లాడారు. అలాగే జి.కొండూరు, కంచికచర్ల, చందర్లపాడు మండల కేంద్రాంల్లోనూ పారిశుధ్య కార్మికులు ధర్నాలు నిర్వహించారు. మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించి అనంతరం స్పందనలో వినతిపత్రం అందజేశారు.

... వార్తలు లోపలి పేజీల్లో

రైతన్నకు నీటి కష్టాలు



కాలువల్లో పడిపోయిన నీటి మట్టం

నారుమళ్లు, నాట్లు, ఎండిపోతున్నాయని ఆందోళన

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పులిచింతల ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం నీరు విడుదల్లో జాప్యం జరగడంతో కృష్ణా డెల్టాలో నీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రకాశం బ్యారేజీ వద్ద 11 అడుగులు ఉండాల్సిన నీటి మట్టం 9.7 అడుగులకు పడిపోయింది. దీంతో కాలువలకు విడుదలయ్యే నీటి పరిమాణాన్ని నాల్గో వంతుకు తగ్గించారు. కాలువల్లో నీరు అడుగంటడంతో వరి పొలాలకు నీరు అందడం లేదు. మూడు రోజులుగా వేస్తున్న ఎండల తీవ్రతకు నారుమళ్లు, నాట్లు, వెద పద్ధతిలో సాగు చేసిన వరి ఎండుతోందని రైతులు వాపోతున్నారు. కాలువలకు నీరు విడుదల చేసి ఆదుకోవాలని సోమవారం స్పందనలోనూ ఫిర్యాదులు అందాయి.

కాలువ పేరు	ఆయకట్టు ఎకరాలు	నీటి సామర్థ్యం, క్యూసెక్కులు	విడుదలవుతున్న నీరు క్యూసెక్కులు
బందరు	1,07,837	3,035	750
కెఇబి	1,36,286	1,980	750
రైవస్	1,75,000	5,200	1,500
ఏలూరు	1,15,000	2,000	751
మొత్తం	**5,33,286**	**12,215**	**3,751**

నాల్గో వంతు మాత్రమే విడుదల

బందరు, కృష్ణాఈస్ట్రన్ కెనాల్ (కెఇబి) రైవస్, ఏలూరు కాలువల పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 12,215 క్యూసెక్కులు. ఈ కాలువలు అధిక మొత్తంలో కృష్ణా, స్వల్పంగా ఏలూరు జిల్లాల పరిధిలోని 5,33,286 ఎకరాల్లో పంటలకు సాగు నీరు అందాల్సి ఉంది. ప్రకాశం బ్యారేజీలో నీరు అడుగంటడంతో కేవలం 3,751 క్యూసెక్కులు నీరు మాత్రమే విడుదల చేస్తున్నారు. విడుదలవుతున్న కొద్దిపాటి నీరు ఎగువ ప్రాంతాల్లో రైతులే కాలువలపై ఆయిల్ ఇంజన్‌లు పెట్టి తోడేస్తున్నారు. అసలే పెట్టుబడులు పెరిగాయనుకంటే (మిగతా 6లో)



ధర్నా చౌక్‌లో విద్యుత్ కార్మికుల దీక్ష

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం విడనాడి, వారి న్యాయమైన డిమాండ్స్‌ను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ల పోరాట కమిటీ, విజయవాడ సర్కిల్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో సామూహిక నిరసన దీక్ష కార్యక్రమం సోమవారం చేపట్టారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ అధ్యక్షులు ఎల్‌రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగరాజు, సర్వేశ్వరరావు, శ్రీనివాస్, కిరణ్, జగన్, మణిపాల్ దీక్షల్లో కూర్చున్నారు. పోరాట కమిటీ సర్కిల్ నాయకులు జి కనకలింగేశ్వరరావు, పి అనిల్‌కుమార్, ఎస్ విజయరావు, హేమంత్ అధ్యక్షులుగా వ్యవహరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, ఎనర్జీ అసిస్టెంట్స్‌ను విద్యుత్ (మిగతా 6లో)

హింసపై గర్జిద్దాం

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో రోజురోజుకూ మహిళలపై జరుగుతున్న హింసపై గర్జించేందుకు మహిళా లోకం సిద్ధమైంది. ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 28న హిందూపురం, విశాఖ నుంచి చేపట్టిన 'హింసపై మహిళల పోరుయాత్ర' ముగింపు సభ మంగళవారం



జింఖానా గ్రౌండ్స్‌లో సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

- నేడు 'హింసపై మహిళల పోరుయాత్ర' ముగింపు సభ
- జింఖానా గ్రౌండ్స్‌లో సభకు ఏర్పాట్లు
- తరలివస్తున్న మహిళా లోకం
- విజయవాడలో రెండు రాష్ట్ర జాతాల విస్తృత ప్రచారం

ఉదయం 11 గంటలకు జరగనుంది. ఇందుకు విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం సాయంత్రానికి రెండు జాతాలు విజయవాడకు చేరుకుని విస్తృత ప్రచారం నిర్వహించాయి. సభకు పెద్ద ఎత్తున మహిళలు, అభ్యుదయ



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి

వాదులు, వామపక్ష శ్రేణులు తరలిరావాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లా నుంచి చేపట్టిన 'హింసపై మహిళల పోరుయాత్ర' సోమవారం విజయవాడలో ముగిసింది. నగరంలోని దుర్గాపురంలో ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన యాత్ర ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, భానూనగర్, మధురానగర్ (కొబ్బరితోట), శారదా కళాశాల, సింగ్‌నగర్ 58వ డివిజన్ కృష్ణాహోటల్ సెంటర్, లూనా సెంటర్, వాంబేకాలనీ, కండ్రిక, రాజీవ్‌నగర్, ఆర్‌ఆర్ పేటలో రాత్రికి జాతా ముగిసింది. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, ఉపాధ్యక్షులు పూర్ణ, సత్యవతి నేతృత్వంలో (మిగతా 6లో)

నేడు ముగింపు సభ

• హాజరుకానున్న బృందాకరత్, పుణ్యవతి

ప్రజాశక్తి-విజయవాడ: మహిళలపై హింసకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన పోరుయాత్ర ముగింపు సందర్భంగా ఈ నెల 8వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీదేవి, కె.సరోజ ఒక ప్రకటనలో మహిళాలోకానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ఐద్వా జాతీయ నాయకురాలు బృందాకరత్, కోశాధికారి ఎస్.పుణ్యవతి పాల్గొంటారని ఆమె తెలిపారు. జూలై 28న హిందూపురం, విశాఖ నుండి ప్రారంభమైన 'హింసపై మహిళల పోరు యాత్ర'లు మంగళవారం విజయవాడలో ముగియనున్నాయని తెలిపారు.



బృందాకరత్



పుణ్యవతి

కూలిన ఇళ్లు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్



కూలిన ఇళ్లు పరిశీలిస్తున్న కలెక్టర్

పశ్చిమ నియోజక వర్గంలోని 38వ డివిజన్ రావిచెట్టు సెంటర్ కొండ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రెండు ఇళ్లు ధ్వసం అయ్యాయి. ఆ ఇళ్లను మరియు పరిసర ప్రాంతాన్ని సోమవారం కలెక్టర్ ఢిల్లీరావుతో కలిసి పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, బొమ్ము మధు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ఉద్యోగాలపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పరిశ్రమ లలో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై అలుమ్ని అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రామినెంట్ అల్యూమిని గ్లోబల్ క్లస్టర్ డైరెక్టర్ (ఆస్ట్రేలియా) కె.వీరేంద్ర కుమార్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ పరిశ్రమల్లో నైపుణ్యం ఉన్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్‌లో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె.హరినాధ రెడ్డి, అలుమ్ని కోఆర్డినేటర్ అనిల్ రాజు, శివ వరప్రసాద్, లక్ష్మి లావణ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- తిరువూరు : ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా గ్రామంలోని గానుగపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీ అయిన బి.రాంబాబును, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిప్యుటేషన్‌పై పనిచేసి వెళ్లిన డి.రామాచారిని సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, రాంప్రదీప్, సుద ర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు, రాము, ప్రసన్న, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ

ప్రజా శక్తి ఎ కొండూరు : మండల కేంద్రమైన ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం మండల చైతన్య మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పిటిసి సభ్యులు భూక్యా గనియా, ఎంపీడీవో కే ఏ ఎస్ రవికాంత్ కలిసి గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వల్లంపట్ల, కంభంపాడు, అట్ల ప్రగడ, ఎ.కొండూరు, ఎ.కొండూరు తండా గ్రామాల్లోని స్వయం సహాయక సభ్యులు వారి జీవనోపాదులను పెంపొందించుకోవడానికి గానూ 8 యూనిట్ల మేక పిల్లలను 2 యూనిట్ల గొర్రె పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీటి ద్వారా ఆర్థికంగా అభివద్ధి చెందాలని కోరారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సోమవారం వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ కింద అంగన్వాడీ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి వత్సవాయి మండలం అల్లురుపాడు గ్రామానికి చెందిన మల్లాది ప్రసాదరావు, నాగమణి దంపతులు రూ.10116/- విరాళంగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రాలు అందజేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎంకెటిఎస్ వరప్రసాద్ తెలిపారు.

కుట్టుశిక్షణతో ఆర్థిక స్వావలంబన

ప్రజాశక్తి - విజయవాడ : ఆర్థిక సమస్యలతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్న పరిస్థితుల్లో .... 'మీకు మేమున్నాం తోడుగా..' అంటూ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) అండగా ఉంటోంది. పిల్లల్లో మేథో సంపత్తి పెరగటానికి బాలోత్సవ్ కార్యక్రమాలు, యువతకు కంప్యూటర్ శిక్షణ, మహిళలకు కుట్టు, ఎంబ్రాయిటరీ, పెయింటింగ్ వంటి శిక్షణలు ఉచితంగా అందిస్తూ ఎవరికి వారే స్వయం సమద్ధి సాధించటానికి తోడ్పాటును అందిస్తోంది. ఎంబివికె ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో రోటరీ మిడ్‌టౌన్ విజయవాడ సౌజన్యంతో విజయవాడ గవర్నరుపేటలో ఎంబివికెలో గత 100 రోజులుగా కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. శిక్షణ పొందిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు మాగంటి కష్ణప్రభు, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ కె.హరిత చౌదరి, సెక్రటరీ జి.సరస్వతి, ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ బాధ్యులు పిన్నమనేని విజయ (మహిళా విభాగం), రామరాజు, కాట్రగడ్డ స్వరూపరాణి, టైలరింగ్ టీచర్ పి.గాయత్రి తదితరుల చేతులమీదుగా సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. అదేసమయంలో పై రెండు సంస్థల ఆధ్వర్యంలో మిషన్ ఎంబ్రాయిటరీ శిక్షణా కార్యక్రమం



మాట్లాడుతున్న కృష్ణబాబు

కూడా ప్రారంభమైంది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు మాగంటి కష్ణప్రభు మాట్లాడుతూ తమ సంస్థ మహిళలకు నిరంతరం ప్రోత్సాహంగా నిలుస్తుందన్నారు. ఎంబివికె సౌజన్యంతో గత కొంతకాలంలో వివిధ రకాల శిక్షణలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ప్రెసిడెంట్ కె.హరిత చౌదరి, సెక్రటరీ సరస్వతి మాట్లాడుతూ న్యూ ట్రెండ్‌ను సైతం అవలీలగా చేయగలిగారన్నారు. శిక్షణా కేంద్రం బాధ్యురాలు, ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పిన్నమనేని విజయ మాట్లాడుతూ...గత రెండేళ్లుగా మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం పలు కోర్సుల్లో శిక్షణా తరగతులు ఏడాది పొడవునా నిర్వహిస్తున్నామన్నారు.



ఉచిత భోజనం పెడుతున్న దృశ్యం

ఉచిత భోజనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరంతరం జరిగేలా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం సోమవారం ఐదో రోజు కొన సాగింది. గండ్రాయికి చెందిన గణితి మనోజ్ కుమార్ మేనకోడలు పుట్టిన రోజు సందర్భంగా క్యాంటీనులో అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

చేనేత కార్మికులకు అండగా ...

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను స్వగహంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు దేవరశెట్టి వీరభద్రంని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ నేతన్న నేస్తం ద్వారా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అండగా ఉన్నారని అన్నారు.

వేపలవాగు పూడిక తీత పనులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వేపలవాగు పూడిక తీత ద్వారా రైతులకు నీరు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని తిరుమలగిరి క్రాస్ రోడ్డు నుండి ఆర్.టి.సి. కాలనీ, వై.వై. కాలనీ, సీతారామపురం మొదలగు ప్రాంతముల మీదుగా ప్రవహిస్తూ ఊర చెరువులోకి కలుస్తున్న వేపలవాగులో పూడిక తీత పనులను రాఘవేంద్ర సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు ఊరచెరువుపై ఆధారపడిన రైతులకు నీరు అందించేందుకు వేపలవాగులో ఈ పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు.

గద్దర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: అనారోగ్యం తో మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు మాజీ కొండపల్లి సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరావు లు మాట్లాడుతూ తన ఆటపాట లతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ మృతితో ప్రజా ఉద్యమాలు, పౌరహక్కుల పోరాటాల్లో ఒక శకం ముగిసింది అని,ప్రజా గొంతుక మూగబోయింది అని అన్నారు.ప్రజా యుద్ధనౌక అస్తమించింది అని ,తన పాటలతో విప్లమోద్యమానికి ఊపిరిలూదిన గద్దర్ కన్ను మూయటం దురదృష్టకరమని, తన పాటలతో ప్రజా చైతన్యానికి ఎనలేని కషి చేసిన ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ అన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి జయరాం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోమవారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండి తులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి ఉన్నారు.

ఎన్‌ఎసి జ్యూయలర్స్ బంగారు చైన్ విరాళం

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి అమ్మవారికి సోమవారం ఎన్‌ఎసి జ్యుయలర్స్, టి.నగర్, చెన్నైకు చెందిన మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.అనంత పద్మనాభన్ శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 92 గ్రాముల బరువు గల రాళ్ళతో పొదిగిన బంగారు చైన్‌ను ఆలయ



దుర్గమ్మను దర్శించుకున్న జయరాం

కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని సోమవారం కలిసి అమ్మవారి అలంకరణ నిమిత్తం దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

రూ. 8 లక్షలు విరాళం

దుర్గగుడి ఆలయం నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకంనకు ఒక భక్తుడు రూ.8,20,501లను చెక్కు రూపములో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాతకు ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరము ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

వేదాద్రి ఎత్తిపోతల పథకం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 498.28 కోట్ల రూపాయలతో 38 వేల ఎకరాలకు ప్రయోజనం కలిగించే పథకాన్ని శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ ప్రాజెక్టును ఆపివేయడంతో ఎంతో మంది రైతుల కలలు నిర్వీర్యం చేయడ మేనని విజయవాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టం రఘురాం, మచిలీ పట్నం పార్లమెంట్ టిడీపీ అధ్యక్షులు కొనగళ్ళ నారాయణ అన్నారు. మండలం లోని వేదాద్రి గ్రామ సమీపంలో గల వేదాద్రి ఎత్తి పోతల ప్రాజెక్టును విజయ వాడ పార్లమెంటరీ పార్టీ టీడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, మచిలీ పట్నం పార్లమెంట్ టీడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ ఈస్ట్ ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్, నియోజక వర్గాల ఇన్చార్జులు శ్రీరాం రాజగోపాల్, బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరరావు, కాగీత కష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, శావాల దేవదత్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తెదేపా శ్రేణులు, అభిమానులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి



వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న నాయకులు

అధికారంలో ఉండగా 2019 ఫిబ్రవరిలో ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని ఈ ప్రాజెక్టు 498 కోట్ల రూపాయలతో, 38 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, మరల 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2020 సంవత్సరంలో ముక్త్యాల ప్రాజెక్టును కాదని పేరు మార్చి వేదాద్రి వద్ద వేదాద్రి ఎత్తిపోతల పథకం అంటూ శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ ప్రాజెక్టు పూర్తి చేస్తారని అనుకున్న రైతాంగానికి ఆ ఆశ అడియాశ అయిందన్నారు.

డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపుదాం

ప్రజాశక్తి - విజయవాడ : యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా కళాశాల స్థాయిలో యాజ మాన్యాలు, ప్రిన్సిపల్స్ గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణ (నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలపై సోమవారం కలెక్టర్ ఢిల్లీరావు పోలీస్, కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గ మార్చాలనే లక్ష్యం మేరకు జిల్లాలో డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ అవేర్నెస్ పై టోల్ ఫ్రీ నెంబర్ 14500 తో కూడిన హెచ్చరిక, అవగాహన బోర్డులను, డ్రగ్స్ సరఫరా, వినియోగించే వారి వివరాలు తెలిస్తే సమాచారం అందించేందుకు వీలుగా ప్రతి కళాశాల వద్ద ఫిర్యాదుల పెట్టె(కంప్లైయెంట్ బాక్స్) ఉంచాలని కలెక్టర్ ఢిల్లీరావు కళాశాల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలను ఆదేశించారు.

వెలంపల్లి నోరు అదుపులో ఉంచుకోవాలి : పెందుర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పుంగనూరు పర్యటనలో చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసిపి గుండాల దాడి హేయమైన చర్య అని, దీన్ని కప్పిపుచ్చుకోవటానికి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చంద్రబాబుపై విమర్శలు చేయటం మానుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇలాంటి ఘటనలకు నాటి టిడిపి ప్రభుత్వం పాల్పడిందా ? అని ప్రశ్నించారు. టిడిపి కూడా ఇలా చేసి ఉంటే జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేయగలిగేవాడా అన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
మంగళవారం 8 ఆగస్టు 2023

ప్రాజెక్టుల పేరుతో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు : కొడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని

ప్రజాశక్తి-గుడివాడ : ప్రాజెక్టుల పరిశీలన పేరుతో రాష్ట్రంలో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు చేస్తున్నాడని, మంత్రి పెద్దిరెడ్డి పేరు చెబితేనే చంద్రబాబు ఉలిక్కి పడే పరిస్థితికిలో వచ్చారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని వ్యగ్యంగా వాఖ్యానించారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ 40 ఏళ్ల ఇండస్ట్రీ తన హయాంలో ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు ప్రకటించాలన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు 70 ఏళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్నాయనీ, కనీసం ఆయన జిల్లాకు చెందిన గాలేరు, నగరి కాలువను తవ్వలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో పర్యటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన తెలుగు గంగానే పూర్తి చేయలేని మొనగాడు చంద్రబాబున్నారు. 20 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన టిడిపి , పోలవరంకు వంద కోట్ల పనులు కూడా ఎందుకు చేయలేదన్నారు. పోలవరానికి జాతీయ హోదా రావడానికి కారణం వైఎస్సార్, కేంద్రం కట్టాల్సిన పోలవరాన్ని తన పబ్లిసిటీ కోసం చంద్రబాబు చేపట్టారన్నారు. చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంలా వాడుతున్నాడని సాక్షాత్తు ప్రధాని మోడీనే చెప్పారన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి, అమరావతికి ఏం చేశాడో ప్రజలందరికీ తెలుసాన్నారు. పక్క రాష్ట్రాల్లోని జనాలను పోగేసికువచ్చి పుంగనూరులో చంద్రబాబు సాధించింది ఏముందన్నారు. కుప్పంతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి చంద్రబాబును తరిమికొట్టే వరకు పెద్దిరెడ్డి నిద్రపోరన్నారు. చంద్రబాబుకు మంగళం పాడి, రాజకీయాల నుండి చరమగీతం పాడేది పెద్దిరెడ్డి మాత్రమేనన్నారు.

పూడికతీత పనులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-కోడూరు : రత్నకోడు డ్రైన్ పూడికతీత పనులు చేపట్టాలని కోరుతూ కోడూరు మండల టిడిపి నేతలు సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద స్పందన కార్యక్రమంలో మండల పరిషత్తు అభివద్ధి అధికారి ఆకుల పాండురంగారావుకు వినతి పత్రం అందించారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాలలకు చెందిన ఇతర మైనర్ డ్రైన్ల ద్వారా వచ్చే మురుగునీరు రత్నకోడు డ్రైన్ లో కలసి సముద్రములోకి వెళ్తాయన్నారు. అలాంటి రత్నకోడ్ డ్రైన్ను గత 4 సంవత్సరముల నుండి ఎలాంటి పూడిక తీసే పనులు చేపట్టలేదు. దాని వలన మురుగు వర్షాలు కురిసిన సమయంలో సదరు డ్రైన్ సక్రమంగా నడవకుండా మురుగునీరు పంటపొలాల్లోకి రావడం వల్ల పంటను నాశనమవుతున్నాయన్నారు. కావున రత్నకోడు మరమ్మత్తుల పనులు వెంటనే చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాస్ రావు, తెలుగు యువత అధ్యక్షులు కూరాకుల ప్రసాద్, రేపల్లె ప్రతాప్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గంటా గాంధీ, రామచంద్ర రావు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం, బోళ్ళపాడు గ్రామ దళితవాడ స్మశానభూమి కొరకు భూసేకరణ చేయాలని 'స్పందన' కార్యక్రమంలో కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ వినతిపత్రం అందించారు. బోళ్ళపాడు గ్రామంలో దళితవాడకు చెందిన 100 కుటుంబాల ప్రజలు మతదేహాలు ఖననం చేసేందుకు తగిన స్మశానభూమి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు మార్జిన్లో రహదారికి పక్కనే మతదేహాలను అనేక సంవత్సరాల నుంచి ఖననం చేస్తున్నారని, వారికి శ్మశానభూమి కేటాయించాలని కోరారు.

చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-గన్నవరం : చంద్రబాబు రాజకీయ భవిష్యత్తు అగమ్య గోచరంగా మారడంతో ప్రాజెక్టుల సందర్శన పేరుతో విధ్వంస రచన చేశారని వైసీపీ ప్రజా ప్రతినిధులు విమర్శించారు. సోమవారం గన్నవరం లోని వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ గౌసాని, ఇతర నాయకులు మాట్లాడారు. రక్తపాతం సష్టించాలనే చంద్రబాబు కుట్రతో తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో గొడవలు చేయించారని చెప్పారు.ప్రాజెక్టుల సందర్శన పేరిట చేస్తున్న పర్యటనలో చంద్రబాబువి ఆద్యంతం హింసను రెచ్చగొట్టే ప్రయత్నాలే చేస్తున్నారని, పులివెందులలో బరితెగించిన చంద్రబాబు మాటలు, ఉచ్ఛనీచాలు మరిచి చేసిన వ్యాఖ్యలు ఆయన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్తున్నాయనీ చెప్పారు. అడ్డూఅదుపూలేకుండా మాట్లాడి కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలు, ఘర్షణలు, గలాటాలు, అల్లర్లు రేపి విధ్వంసం సష్టించాలన్నదే చంద్రబాబు మాస్టర్ ప్లాన్ అన్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఇంత ఉన్మాదమా? ఒక ప్రతిపక్ష నాయకుడిది ఇంత దుర్మార్గమా? అని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను ప్రజలు సహించరని పేర్కొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాట్లు చేస్తానని టిడిపి పార్టీ నాయకులు వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. సోమవారం ఎన్టీఆర్ కాలనీలో రాము పర్యటించగా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే రాము స్పందించి రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చేతకాని తనం కారణంగా గ్రామాల్లో ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆయన అన్నారు. గ్రామ టిడిపి నాయకులు శివప్రసాద్, సోమ గాని శివ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జోగి వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు మహబూబ్ బేగ్, జానీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి పాల్గొన్నారు.

రోగికి ఆక్సిజన్ పరికరం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : పెరికీడు గ్రామానికి చెందిన కొల్లి సరోజని అనారోగ్యంతో ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో గత 25 రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఆమెకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వలన లక్ష రూపాయిల విలువ చేసే శ్వాస తీసుకునే మిషను అవసరం మని ఎమ్మెల్యే వంశీ దష్టికి తీసుకెళ్లాగా ఆయన సహకారంతో ఆక్సిజన్ పరికరాన్ని సోమవారం అందజేశారు. ప్లాట్ ఫాం రిక్షా తొక్కుకుని జీవించే కొల్లి సింహాచలం తనకు ఆర్థిక స్తోమత లేక పెరికీడు సర్పంచ్ జాన్ ప్రకాష్ , మాజీ సర్పంచ్ తవ్వా మూర్తి , పండు నాగార్జున కు తెలియచేయడంతో అప్పారావు పేట పర్యటనలో వున్న గన్నవరం శాసనసభ్యులు వంశీ మోహన్ కలసి వివరించగా వెంటనే రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు . హామీ ఇచ్చిన ప్రకారం శ్వాస తీసుకనే మిషను వంశీ పంపించారు. మండల ప్రెసిడెంట్ నక్కా గాంధీ చేతులు మీదుగా పేషంట్ భర్త కొల్లి సింహాచలం కు అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి జోగేశ్వరరావు , మెరుగుమాల శ్రీనివాస్ , కోటే రాజు , గొరిపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు .

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో పార్థసారథి

ప్రజాశక్తి-చల్లపల్లి : మోపిదేవిలో విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పెనమలూరు శాసన సభ్యులు కొలుసు పార్థసారథి సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన పార్థసారథి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం స్వామిని దర్శించుకొనగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్థసారథిని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు దుశాలువాతో సత్కరించగా, ఆలయ సూపరెండెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సన్మానించారు. ఆలయ ఆవరణలో గల నాగవల్లి వక్షం వద్ద పార్థసారథి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత సింహాద్రి వికాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, దామెర్ల దామోదర్, భల్లా లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : ప్రజా గాయకుడు గద్దర్ దళితలపై జరిగి అన్యాయలపై తన విప్లవ పాటలతో వేలాది మంది గుండెలో చిరస్థయిగా నిలిచిపోతారాని దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జిఓ హుమ్‌లో దళిత నాయకులు పొంగులేటి, కంచర్ల అధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో కలసి ప్రజా గాయకుడు గద్దర్ చిత్రాపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జివో్స అసోసియేషన్ గుడివాడ శాఖ కార్యదర్శి గోగుళమూడి రాజేంద్రప్రసాద్, బిఎస్‌పి నాయకలు దారం కరుణకారరావు, మరియబాబు, వామపక్షా నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి, టిడిపి నాయకలు వాసే మురళీ, గోకవరపు సునీల్, గడ్డం ప్రకాషదాసు, వైసిపి నాయకలు వెంపటి సైమన్, జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె), ఇంటూరి గజేంద్ర, నాయకులు మెండు జోజిబాబు, దారం ఉపేంద్ర, పంతగాని సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గన్నవరం :** ప్రజా కళాకారుడు గద్దర్ మతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న తెలిపారు. ఆయన మతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. అనేక ఉద్యమాలు, ఇటీవలి తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారనీ, ఎన్నో పాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రజా గాయకుడు గద్దర్ మతికి వివిధ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు సోమవారం సీతాయలంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట గద్దర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు న్యాయవాది కర్ర సుధాకర్, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల అంబేద్కర్, మేడికొండ విజయ్, లింగం బాబురావు, షేక్ బాబావాలి, మెరుగు అరుణ్ కుమార్, చెన్ను గాంధీ, గొరిముచ్చు రవి, కర్ర రమేష్, కట్టుపల్లి జైపాల్, దిడ్ల ఆనంద్, బేతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో లలిత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.అలాగే గద్దర్ మతికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఘన నివాళులర్పించారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతిదేవి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ నలుకుర్తి పధ్వీరాజ్, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చింతలపూడి బాలు పాల్గొన్నారు.

సచివాలయ భవనం పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామంలోని సుమారు రూ. 90 లక్షలతో అభివద్ధి పనులు పూర్తి చేశామని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని వానాపాముల గ్రామంలో సుమారు 40 లక్షలతో పూర్తిచేసిన సచివాలయ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో పూర్తిచేసిన సచివాలయం హెల్త్ క్లినిక్ సెంటర్లను పరిశీలించామన్నారు. ఆర్‌బికె కేంద్రం పనులుచివరి దశకుచేరుకున్నట్లు పేర్కొన్నారు ఈనెల ఆఖరిలోపు సచివాలయము హెల్త్ క్లినిక్ ఆర్.బికే కేంద్రాలని ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నామన్నారు గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్, విఆర్వో దానియేలు వైయస్సార్‌సిపి నాయకులు నామ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలకు క్రీడా సామాగ్రి బహూకరణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం గోగినేనిపాలెం ఎన్.జి.రంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చినకళ్ళేపల్లి వాస్తవ్యులు పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల భవన నిర్మాణ దాత ఎన్నారై(అమెరికా) డాక్టర్ పిన్నమనేని లెనిన్, డాక్టర్ పిన్నమనేని కవిత దంపతులు షుమారు 35 వేల రూపాయలు విలువగల సాఫ్ట్ బాల్ బ్యాట్ క్రీడా సామాగ్రిని బహుమతిగా అందించారు. ఈ క్రీడా సామాగ్రిని సోమవారం చినకళ్ళేపల్లి వాస్తవ్యులు మాలెంపాటి పిచ్చేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోనేరు శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు దాతలకు కతజ్ఞతలు తెలిపారు.

వర్షాలకు దెబ్బతిన్న వరి

- నారు దొరక్క రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు భారీగా నష్టపోయారు. పల్లపు ప్రాంతాల వరి నీటమునగడంతో వర్షానికి చెరువులను తలపించాయి. ప్రస్తుతం మళ్లీ నాటు వేయాలంటే వరినారు దొరక్క అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం పల్లపు ప్రాంతాల్లో వరినాటు వేసేందుకు అదనంగా ఎకరానికి పదివేల రూపాయలు ఖర్చు అవుతోంది. వరినారు దొరక్క కౌలు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవికాలంలో కాలువల్లో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో నీరు పారుదలలేక పొలాల్లో నీరు నిల్వఉంది. వరిపొలాలు కుళ్లిపోయి పల్లపు పొలాల్లో సుమారు పమిడిముక్కల మండలంలోని లంకపల్లి, మంటాడ, అగ్నిపర్రు, మేడూరు తదితర గ్రామాల్లో 13 వందల ఎకరాలకు పైగా వరినారు మళ్లీ వేయవలసి వచ్చింది.

10న అసైన్డ్ భూముల ఆర్డినెన్సును నిలిపివేయాలని సదస్సు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం దళితులకు భూమి హక్కు కల్పించే పేరుతో వున్న భూములను కూడా భూస్వాములు లాక్కునేలా తీసుకువస్తున్న అసైన్డ్ భూముల 9/77 చట్ట సవరణ ఆర్డినెన్సును నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. దళితులను భూముల నుండి వెళ్లగొట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా అసైన్డ్ చట్టసవరణకు పూనుకుంటోందని ఈ నేపథ్యంలో అసైన్డ్' భూముల 9/77 చట్ట సవరణ ఆర్డినెన్సును నిలిపివేయాలని జరిగే సదస్సులో మేధావులు, ప్రజాతంత్ర వాదులు, దళిత, ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని, సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

సంపూర్ణ పోషణ కిట్లు అందజేత

ప్రజాశకి- మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం పెదపట్నం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ అనూష చేతుల మీదుగా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లును సోమవారం అందజేశారు. రెండు కిలోల రాగి పిండి. కేజీ అటుకులు. 250 గ్రాములు బెల్లం .250 గ్రాములు ఎండు ఖర్జూరం. మూడు కేజీల బియ్యం. ఒక కేజీ కందిపప్పు. అర లీటర్ వంట నూనె .25 గుడ్లు ఐదు లీటర్ల పాలు. గర్భిణీ స్త్రీలకు అందించారు. అంగన్వాడి స్కూల్ సూపర్వైజర్ లక్ష్మీ , అంగన్వాడి స్కూల్ టీచర్స్, గ్రామ సెక్రెటరీ జానకి పాల్గొన్నారు.

మణిపూర్ మారణ కాండను నిరసిస్తూ ర్యాలీలు



గుణదలలో...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మణిపూర్ కాండను నిరసిస్తూ విజయవాడ గుణదల పవిత్ర క్రైస్తవుల ఆరాధన ఆర్‌సిఎం చర్చి వద్ద ఎన్‌టిఆర్ జిల్లా కెవిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో బెత్లెహేమ్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి శాంతి ప్రదర్శన-లూర్ధునగర్ గుండా ఫ్లెకార్డ్స్ పట్టుకుని, నినాదాలు చేస్తూ, అయ్యప్ప నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.నటరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల శ్రీను, జి.అరుణ, విసికె పార్టీ అన్నవరపు సుధీర్, రిటైర్డ్ డాక్టర్ల రాష్ట్ర సంఘం నాయకులు డాక్టర్ "అంక్కయ్య, విల్సన్, ఐద్వా నాయకురాలు జి.సునీత, జి.ప్రసన్నరావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి : సోమవారం మండల కేంద్రమైన వత్సవాయిలో గాంధీ బొమ్మ సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తమనేని రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండేపూడి.చంద్రశేఖర్, బి.రాము వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, దేవయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వత్సవాయిలో...

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో క్రైస్తవ ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం శాంతి ర్యాలీ నిర్వహించారు. నందిగామ పురవీధుల్లో గ్యాస్ కంపెనీ, బైపాస్ రోడ్డు నుండి గాంధీ సెంటర్, పాత బస్టాండ్, రైతుపేట మెయిన్ బజార్, సీఎం రోడ్, ఆర్డిఓ ఆఫీస్ వరకు ప్లే కార్డులతో భారత రాజ్యాంగ హక్కుల్ని కాపాడాలని, మణిపూర్ రక్షించండి మారణకాండను ఖండించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు సూరపల్లి జయరాజ్, రేగడ్ల సోయన్ రాజా, బల్ల శ్రీనివాసరావు, పలు సంఘాల నాయకులు యువత పాల్గొన్నారు.



నందిగామలో..

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు



చిన్నారులకు టీకాలువేసిన కలెక్టర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 38వ డివిజన్ లో గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు చిన్నారులకు నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని పోమవారం పిల్లలకు టీకాలు వేశారు. అనంతరం మీ పిల్లలకు టీకాలు వేయించండి -ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉంచండి అనే పోస్టర్లను ఆవిష్కరించారు.



9న ఉద్యోగ కార్మిక మహాధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు తలపెట్టిన ఆగష్టు 9న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఇబ్రహీంపట్నం కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడారు.

తిరువూరు : దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు, సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు ఎఐటియుసిల ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం తిరువూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

విజయవాడ : కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న" క్విట్ మోడీ... సేవ్ ఇండియా" పేరుతో దేశవ్యాప్త జరిగే నిరసన కార్యక్రమాలలో బాగంగా అదే రోజున విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ప్రదర్శన ,ధర్నా చౌక్ లో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్కూటర్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య,సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, నాయకులు కె దుర్గారావు, ఎం బాబురావు , వై సుబ్బారావు, టీ ప్రభుదాస్, ఎఐటియుసి నగర నాయకులు ఎం.సాంబశివరావు, ఇఫ్టు నాయకులు రామకష్ణ, రవిచంద్ర,మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచల స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు వెంకటాచలస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ నరసింహారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు సీనియర్ తాపీ మేస్త్రి వేముల నరసింహారావు (63) ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. 50 సంవత్సరాలుగా భవన నిర్మాణ రంగంలో మేస్త్రిగా పనిచేస్తూ, తిరువూరు పరిసర ప్రాంతాలలో 'నరసింహారావు మేస్త్రిగా పట్టణ ప్రజలకు సుపరిచితులు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, తాపీ వర్కర్లు, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నరసింహారావు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కొత్తపల్లిలో చేనేత వస్త్ర దినోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం చేనేత వస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చేనేత వస్త్రాలు ధరింపజేసి, ప్రత్యేక ఆకర్షణతో ప్రదర్శింపజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కొంగల వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు

రూ.10 వేలు అందజేత

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని రాజవరం గ్రామంలో గట్టి గుండె సాల్మన్ ఆదివారం మృతి చెందారు. సోమవారం వైఎస్‌ఆర్ బీమా కింద మట్టి ఖర్చులకు కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ చెన్నుపాటి నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చెన్నుపాటి శేషగిరిరావు, కార్యదర్శి రాజేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ కే గోపాలకష్ణ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ తీరుపై అంగన్వాడీ నిరసన



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కమిషనర్ తీరుపై సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన చేపట్టారు. ఎన్నికల విధులలో భాగంగా బీఎల్వో విధులు నిర్వహిస్తున్న అంగన్ వాడీలను అసభ్య పదజాలంతో అందరి ముందు దూషించిన కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు తీరుకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్ చాంబర్ ఎదుట సోమవారం సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ అంగన్ వాడీలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీలు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ విధులకు హాజరవుతున్న తమపై కమీషనర్ నిర్లక్ష్య ధోరణి పట్ల అంగన్ వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ అంగన్ వాడీలను అసభ్య పదజాలంతో దూషించిన కమిషనర్ వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల మెరుగైన వేతన సవరణ కోసం ఒప్పంద కార్మికుల పర్మినెంట్ కోసం విద్యుత్ ఉద్యోగులు మరియు కార్మికులు స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో తిరుపతి కార్యక్రమంనకు ఉద్యోగులు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు. విద్యుత్ స్ట్రగుల్ కమిటీ పోరాటాన్ని అడ్డుకొనేందుకు విద్యుత్ నాయకులను అరెస్ట్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని ధర్నా చౌక్ లో ఏర్పాటుచేసిన సామూహిక నిరాహార దీక్ష లో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు ఉద్యోగులు పాల్గొనాలని ఎన్టిటిపిఎస్ స్ట్రగుల్ కమిటీ విద్యుత్ ఉద్యోగ సంఘ నాయకులు పిలుపు నిచ్చారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

దూది బ్రహ్మయ్య తల్లి సీతమ్మకు పలువురి నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజక వర్గంలోని 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూది బ్రహ్మయ్య మాతృమూర్తి దూది సీతమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా సోమ వారం ఊర్మిళా నగర్‌లోని వారి నివాసం వద్ద స్వర్గీయ దూది సీతమ్మ పెద్దకర్మ కార్యక్రమ జరిగింది. ఈ సందర్భంగా దూది బ్రహ్మయ్యను పలువురు టిడిపి నాయకులు, స్థానికలు పరామర్శించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లింగమనేని శివరాం ప్రసాదు, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకష్ణ ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ నమ్మి భాను ప్రకాష్ యాదవ్, కానకారావు, బొడ్డుపల్లి శ్రీనివాసరావు పాల్గొని కీర్తిశేషులు దూది సీతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



దూది సీతమ్మకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

48వ డివిజన్‌లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ లోగల కొండప్రాంతంలో పలు ప్రజా సమస్యలు పరిష్కారానికై సోమవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించారు ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కొండ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారి వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. డివిజన్ అభివద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ కార్పొరేటర్ అత్తలూరి ఆదిలక్ష్మి, వైసీపీ నాయకులు పెద్దబాబు, పీళ్ళ సూరిబాబు, అయిత కిషోర్, దుక్క దుర్గారావు, శిరం వెంకట్రావు, ఎండి భాష, చిచా, లక్ష్మి, వరలక్ష్మి,మేహరాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గహ సారధులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పర్యటనలో వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

మున్నలూరు నుండి నీరు విడుదల

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలంలోని మున్నలూరు గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీం నుండి సాగునీటి ని విద్యుత్ మోటార్లకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు సోమవారం స్విచ్ ఆన్ చేసి పంట పొలాలకు సాగునీటిని విడుదల చేశారు... అనంతరం గ్రామ రైతులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు మాట్లాడారు. శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీం ద్వారా మున్నలూరు, మొగులూరు, కునికినపాడు గ్రామాల పరిధిలో గల సుమారు 700 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని పోలవరం కాలువలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘట నపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విఆర్‌ఓ గొరిపర్తి రంగా రావు సంబంధిత ప్రాంతానికి వెళ్ళి చూడగా సుమారు 40 సంవత్స రాల వయస్సు గల పురుషష్టని మృతదేహం గుర్తిం చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నమోదుచేసి విచారణ చేపట్టారు.

రద్దు చేసిన పింఛన్లు విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి - భవానీపురం : గత ఏడాది క్రితం తప్పుడు నిబంధనలతో వైసిపి ప్రభుత్వం ఫించన్లు రద్దు చేసిందని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. దివ్యాంగులతో సాటు అనేకమందికి చెందిన వివిధ రకాల పెన్షన్లను తొలగించిన నేపథ్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సితార సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషమణి పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి అవ్వకు, ప్రతి దివ్యంగులకు ఫించన్లు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఏళ్ళ తరబడి ఫించన్లు తీసుకుంటున్న వారి పెన్షన్ల కూడా తొలగించి వేశారని మండిపడ్డారు. దీనికి ఉధాహరణ ఏమంటే నగరంలోని 43వ డివిజన్‌లో నివాసం వుంటే పోలియో బారిన పడి వీల్ చైర్‌కే పరిమితమైన దివ్యాంగురాలి ఫించన్‌ను గత ఏడాది ఆగస్టులో వైసిపి ప్రభుత్వం తొలగించిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నాయకులు, (ఎన్‌పిఆర్‌డి), మహిళా సంఘం (ఐద్వా) నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి కంచికచర్ల : ఇటీవల కంచికచర్ల మండలం కీసర సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 5వ తేదీ ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గోపీచంద్ అనే వ్యక్తి నందిగామ వైపు బైక్ పై వెళుతూ కోళ్ల బండిని ఢీకొని గాయాలపాలై ఆస్పత్రిలో చేరాడు. చికిత్సపొందుతూ సోమవారం తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెగ్యులర్ చేయాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కష్ణాజిల్లా అధ్యక్షులు డి.సత్య నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు దుమ్ము దూళి దుర్గంధం లో పనిచేస్తూ అరోగ్యాన్ని లెక్క చేయకుండా పట్టణ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నరని, కానీ నేటికీ వీరికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇప్పటి వరకు న్యాయం చేయలేదన్నారు. అలాగే , సిపిఎస్ని రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, నాలుగు సంవత్సరాలు అయినా హామీని అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి. నాగమల్లేశ్వరరావు, మచిలీపట్నం నగర యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ, ఉపాధ్యక్షులు తాడిచెట్టు వెంకటేశ్వరరావు, గుడివాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్యాల ఏడుకొండలు, నాయకులు కస్తూరి రమేష్, మచిలీపట్నం యూనియన్ కమిటీ సభ్యులు బి. సుబ్బారావు, సిరంశెట్టి విజయ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు కి వినతి పత్రం అందజేశారు.



ఆందోళన చేస్తున్న మునిసిపల్ కార్మికులు

గండిగుంట 10వ వార్డు ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి -ఉయ్యూరు : గండిగుంట గ్రామ పంచాయితీ 10వ వార్డు ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఎంపీడీవో విమాదేవి సోమవారం తెలిపారు. ఈనెల 8నుండి 10వ తేదీ వరకు నామినే షెన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 12న అభ్యంతరా లపై అపీల్, 13న అప్పీళ్ల పరిష్కారం, 14న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు మధ్యాహ్నం 3 గంటల తరువాత తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, 19న ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1గంటవరకు పోలింగ్, అదేరోజు 2గంటల తరువాత ఓట్లలెక్కింపు ఫలితం వెల్లడించనున్నట్టు తెలిపారు.

కూచిపూడి కళాపీఠంలో ప్రవేశాలకు 136 మంది హాజరు

ప్రజాశక్తి - మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడిలో వివిధ కోర్సులలో ప్రవేశాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సర్టిఫికెట్ డిప్లమో సాత్విక, అభినయం ,యక్షగానం, అన్నమయ్య, ఎం పి ఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఇంటర్వ్యూలకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 136 మంది హాజరయ్యారని కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ చింతా రవిబాలకష్ణ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెడన : క్యాన్సర్ భారిన పడిన గూడూరు గ్రామ 7వ వార్డు వాలంటీర్ కంచర్ల ప్రశాంతికి పెడన నియోజకవర్గం జనసేన నేత యడ్లపల్లి రామ్ సుధీర్ రూ.50 వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను వైసిపి కూలీలకన్నా హీనంగా చూస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి ఒడుగు ప్రభాస్ రాజు, కష్ణా జిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి చంద్రమౌళి, జనసేననాయకులు కూనపరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో శ్రామిక మహిళా రాష్ట్ర సదస్సు

- శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె. ధనలక్ష్మి

ప్రజాశక్తి - గుడివాడ : మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను నిర్మూలించడం కోసం మహిళల లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కే ధనలక్ష్మి డిమాండ్ చేశారు. గుడివాడ సుందరయ్య భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరోధక కమిటీలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. మహిళలను హింసించే వారి తరఫున పాలకవర్గం నిలబడటం విచారకంమన్నారు. దీనికి ఉదాహరణగా మణిపూర్ లో జరిగిన ఘటన దేశమే కాదు ప్రపంచం మొత్తం ఉలిక్కిపడేలా భారతదేశం పరువును తాకట్టుపెట్టాలా మోడీ ప్రవర్తన ఉందన్నారు. జాతి జాతినే నిర్మూలించడం కోసం ఆర్థికపరమైన అంశాన్ని చేజిక్కించుకోవడానికి హిందూ ముస్లింలు, హిందూ క్రిస్టియన్ల మధ్య ఘర్షణలు లేపి మహిళలని నగ్నంగా ఊరేగించి చంపించే పని అక్కడ జరుగుతుందన్నారు. ఎంత జరుగుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కానీ, చంద్రబాబు నాయుడు కానీ, పవన్ కళ్యాణ్ కానీ ఎవరూ కూడా బిజెపి విధివిధానాలకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. శ్రామిక మహిళా రాష్ట్ర సదస్సు ఈనెల ఆగస్టు 27 28 తేదీలలో కష్ణాజిల్లా గుడివాడలోని కమ్మవారి సత్రంలో జరుగుతుందని శ్రామిక మహిళలు అందరూ హాజరుకావాలని కోరారు. భద్రత లేని ఉద్యోగాలలో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తూ ఉన్నారని దీర్ఘకాలికంగా పనిచేసే స్కీమ్స్ లో పనిచేసే వారికి భద్రత కరువైందన్నారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి తన శ్రీ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో జరిగే రాష్ట్ర సదస్సుకు శ్రామిక మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షురాలు డి ధనలక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు ఏ భవాని, అంగన్వాడి మాజీ అధ్యక్షురాలు జివిఎస్ కుమారి, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో డ్న శామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి

చేనేత కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీనియర్ చేనేత కార్మికులను అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. ఘంటసాల గోటకం కమ్యూనిటీ హాల్లో జ్ఞానోదయ వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు జానం సుధాకర్ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదుగురు సీనియర్ చేనేత కార్మికులు మునగాల సుబ్బారావు, ఉద్దంటి వెంకట సుబ్బారావు, కేతన శకుంతల, పంచెల కోటేశ్వరరావు, కోదాటి శశిరేఖ, దుశ్శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, ఎంపీపీ వేమూరి రజినీ కుమారి, ఘంటసాల మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైసీపీ బీసీ సెల్ నేత పడమట వీర కుమార్, మాజీ సర్పంచ్ తాతా సీతారామయ్య పాల్గొన్నారు.అలాగే జాతీయ చేనేత దినోత్సవాన్ని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల వద్ద ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు గ్రంథాలయాధికారి దారా సుజాత, పర్యవేక్షకులు జె.ప్రభుదాస్ లు జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం టి.నాగబాబు, అంగన్వాడీ టీచర్ ఆదిరాల కనకదుర్గ, పాల్గొన్నారు.

మాతా మరణాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మాత మరణాలకు నిర్లక్ష్యం కారణం కారాదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడబోమని కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు హెచ్చరించారు. మాతా శిశు మరణాలు, ఇతర అంశాలపై సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ఛాంబర్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు వైద్య అంశాలపై క్షుణంగా మాట్లాడారు. ఇటీవల మరణించిన బెజవాడ నాగశ్రీ, పావని, కీర్తన, తోట పావని, భవాని, యర్రంశెట్టి లక్ష్మీ మంగేశ్వరి తదితరుల మతికి దారి తీసిన వైద్య సంబంధిత కారణాలపై ఆయా వైద్య సిబ్బంది నుంచి వాస్తవ సమాచారం రాబట్టారు. మాత మరణాల నివారణకు వైద్యులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు భగవం తుడి తర్వాత వైద్యున్ని విపరీతంగా విశ్వసిస్తారన్నారు. వారి నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయరాదన్నారు. ముందుగా ఆస్పత్రిలో చేరి ఎక్కువ రోజులు చికిత్స పొందినా, కాన్పు సమయంలో వారు మతి చెందడం ఎంతో బాధాకరమైన సంఘటనలుగా నిలుస్తాయన్నారు. ఈ తీరును బహుళ దశల్లో వైఫల్యంగా భావించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సకాలంలో సరైన నిర్ధారణ చేయకపోవడం సరికాదని స్పష్టం చేశారు. నివారించ దగిన మరణాలపై స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో గైనిక్ సంబంధిత అన్ని సౌకర్యాలు ఉంటేనే గర్భిణీ స్త్రీలు అడ్మిట్ కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతబాయి, రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి,డిఐఓ డాక్టర్ శర్మిష్ఠ, డిసిహెచ్ ఎస్ డాక్టర్ ఇందిరా దేవి, మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్టులు, జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యారోగ్యశాఖ అధికారులు,విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి చెందిన స్పెషాలిటీ డాక్టర్లు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

సమస్యలకు త్వరితగతిన పరిష్కారం : ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రజలకు మరింత చేరువగా, సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ పి జాషువా తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ఎల్లవేళలా కష్ణా జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. ఫిర్యాదుదారులు వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుండి అర్జీలు సమర్పించడానికి వచ్చే బాధితులను దష్టిలో ఉంచుకొని అర్జీదారుల కొరకు ఎస్పీ మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారు.

కాలువల ద్వారా నీరు విడుదల చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : వర్షాలకు పంటలు వేసిన వరిపొలాలు దెబ్బతిన్నాయని, వరి పొలాలకి నష్టపరిహారం ఇవ్వకపోగా మళ్లీ ఇప్పటి వరకు కాలువల ద్వారా నీటిని విడుదల చేయకపోవటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆరోపించారు. నాట్లు వేసుకునే వరి పొలాలు, ఎదవేసిన పొలాల్లో దెబ్బతిన్న చోట తిరిగి నాట్లు వేసుకునేందుకు, కలుపు తీసుకునే వాటికి సాగునీరు అందక పోవుటవలన రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం , సంబంధింత అధికారులు పంటకాలువల ద్వారా సాగు నీరు విడుదల చేసి పంటపొలాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ రైస్ సంఘం సీనియర్ నాయకులు జనార్దన్ రావు సమ్మెట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పాగోలు ఎస్సీ కాలనీలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి మంజూరు చేసిన నిధులు రూ.పది లక్షలతో రెండు ఎస్సీ కాలనీలను కలుపుతూ జడ్పీ మెయిన్ రోడ్డు వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఎంపీటీసీ బంగారుబాబు, సర్పంచ్ తోట శ్రీనివాసరావు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్ పూజలు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : గ్రామ రెవెన్యూ సహాయకులకు దీర్ఘ కాలంగా పెండిగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొడ్డు వెంకట రత్నం, చాట్ల రమేష్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని,డి.ఎ.తో కూడిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పుడు వీఆర్ఎ నుండి వీఆర్ఓ, నైట్ వాచ్మెన్, అటెండర్లకు పదోన్నతులు కల్పించేందుకు జాబితాలు సిద్ధం చేశారని కానీ నేటి వరకు ఇవ్వలేదన్నారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ పద్ధతిలో అటెండర్లు ఉ ద్యోగాలు ఇస్తున్నారని దిని వల్ల ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న తామంతా తీవ్రంగా నష్టపోతున్నమన్నారు. ఈ మధ్యకాలంలో భూరక్ష రీసర్వే భాగంలో మండలాలలోని అనేక గ్రామాలలో విఆర్ఎ ల కషి ఎంతో ఉందన్నారు. సి ఐటియు, నాయకులు బి.సుబ్రమణ్యం, సిహెచ్ జయరావు లు సంఘీభావం తెలిపిన ఈ ధర్నాలో వెన్నా వెంకటేశ్వరావు, రాఘవులు, జాన్సీ, అరుణ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రైతన్నకు నీటి కష్టాలు

ఇంజన్ కిరాయిలు, ఆయిల్‌కు అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. కొద్దిమంది రైతులు బోరు మోటర్ల ద్వారా నీటిని పంటలకు అందిస్తున్నారు. అయితే అత్యధిక విస్తీర్ణంలో వరి పొలాలు నీరందక ఎండుతున్నాయి.

పంట రక్షించండి

మాదాసు అర్జునరావు, రైతు, గూడూరు మండలం, కల్పడం

కల్పడంలో ఏడు ఎకరాలు సొంత భూమి ఉంది. మరో నాలుగు ఎకరాలు కౌలుకు చేస్తున్నా. వెద పద్ధతిలో వరి సాగు చేస్తే వర్షాలకు పొలాలు మునిగిపోయాయి. తిరిగి నాట్లు వేయడానికి నారుమళ్లు పోశా. ముక్కొల్లు బ్రాంచి మల్లాపురం చానల్‌కు నీరు రావడం లేదు. ఎండలకు పంట ఎండిపోతోంది. నీరు విడుదల చేసి పంటలు రక్షించాలి.

సముద్రపు నీరు ఎదురొస్తోంది

రాళ్లపల్లి దివిజేంద్రనాథ్, రైతు, చిన్నాపురం, మచిలీపట్నం

చిన్నాపురం ప్రాంతంలో మా పొలానికి కాలువ నీరు రావడం లేదు. రొయ్యల చెరువుల్లో ఉప్పు నీరు కాలువకు ఎదురొస్తోంది. భూమి చౌడు బారుతుంది. పంట దెబ్బతిని నష్టం జరుగుతుంది. వెంటనే బ్యారేజీ నుంచి నీరు విడుదల చేయాలి.

పులిచింతల, పట్టిసీమ నీరు వస్తోంది

ప్రసాద్‌బాబు, ఇరిగేషన్ ఎస్ఇ, విజయవాడ

బ్యారేజీ లెవెల్ 11 అడుగులు ఉండాలి. 9.7 అడుగులకు పడిపోయింది. కాలువలకు విడుదలవ్వాల్సిన నీటి పరిమాణాన్ని తగ్గించాం. పులిచింతల నుంచి రెండు వేల క్యూసెక్కులు మాత్రమే వస్తోంది. పులిచింతలలో ఐదు వేలు క్యూసెక్కులు, పట్టిసీమ ద్వారా మరో 4,500 క్యూసెక్కులు అదనంగా విడుదల చేశాం. మంగళవారం నాటికి ఈ నీటి ప్రవాహం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుంటుంది. వచ్చిన నీరు వచ్చినట్లు కాలువలకు పూర్తి సామర్థ్యంతో విడుదల చేస్తాం. రైతులకు నీటి కొరత లేకుండా సరఫరా చేస్తాం.

అర్జీలకు పరిష్కారం చూపాలి : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: స్పందనలో వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపడానికి ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ 139 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి తగు కారణాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 21 అర్జీలు



స్పందన అర్జీల పరిష్కారానికి సత్వరమే దృష్టి సారించి అధికారులు పరిష్కరించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం జరిగిన స్పందనలో 21 అర్జీలు స్వీకరించారు. అర్జీలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 12 అర్జీలు వచ్చాయి. జిల్లా పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో జరిగిన స్పందనలో రూరల్ డిసిపి అజిత్ వేజెండ్ల 73 అర్జీలను స్వీకరించారు.

హింసపై గర్జిద్దాం

ఎన్‌టిఆర్ జిల్లా ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు కె.సరోజ, కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీ, నాయకులు షకీల, ఆషా, దేవి, విజయ, అమ్ములు, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, ఆర్‌ఆర్‌పేట, తదితర ప్రాంతాల్లో జరిగిన సభనుద్దేశించి ప్రభావతి మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాల వ్యాపారం, వాటి రవాణా పెరిగిపోయిందని అన్నారు. వీటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. మహిళలు, ప్రజలు చైతన్యవంతమై వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, దీనిలో భాగంగానే ఐద్వా రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తుందని తెలిపారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్:** 58, 59, 60, 63, 64 డివిజన్లలో జరిగిన పోరుయాత్రలో కళాకారులు తమ కళారూపాల ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేశారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చేయి చేయి కలుపుదాం హింస లేని సమాజాన్ని నిర్మిద్దాం అంటూ నినదించారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాల్లోని కుటుంబ సభ్యునికి కారుణనియామకం కింద ఉద్యోగం కల్పించి, వారికి ఎపిఎస్ఇబి సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీస్ రేట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనేక సంవత్సరాల నుంచి కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షకు సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కళాధర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు జిలానీ బాషా, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కమల, సిఐటియు జిల్లా నాయకులు యం.వి సుధాకర్, ఎం.ఎన్ పాత్రుడు మద్దతు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గాంధీచౌక్, ఖమ్మం బ్రాంచ్,
తెలంగాణ- 507003.
ఇ-మెయిల్ ఐడి : UBIN0803111@unionbankofindia.bank

Union Bank of India — A Government of India Undertaking — Andhra — Corporation

స్థిరాస్తులు అమ్మకం కొరకు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాత(లు) / సహపూచీదారు(లు) / హామీదారు(లు) మార్టిగేజ్ చేసిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీచౌక్, ఖమ్మం బ్రాంచ్ అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే"** మరియు **"యధాతథం"** ప్రాతిపదికపై ది. **24-08-2023** తేదీన విక్రయించబడునని **ఋణగ్రహీత : మెస్సర్స్ ప్రవీణ్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : పోతుగంటి ప్రవీణ్, తండ్రి : పి. పురుషోత్తం, ఇ. నెం. 2-1-275/1, రాఘవ మహల్ రోడ్, ఖమ్మం-507003, హామీదారులు : శ్రీమతి పి. వాణి, భర్త : పి. ప్రవీణ్ కుమార్, ఇ.నెం., 2-5-141, భక్తపోతన వీధి, ఖమ్మం-507 003,** రుణగ్రహీత నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీచౌక్, ఖమ్మం బ్రాంచ్‌కు బకాయిపడిన మొత్తం **రూ|| 51,66,298.53** +వడ్డీ+ఇతర ఛార్జీలు వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని **ఋణగ్రహీత : మెస్సర్స్ ప్రవీణ్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : పోతుగంటి ప్రవీణ్, తండ్రి : పి. పురుషోత్తం, ఇ. నెం. 2-1-275/1, రాఘవ మహల్ రోడ్, ఖమ్మం-507003, హామీదారులు : శ్రీమతి పి. వాణి, భర్త : పి. ప్రవీణ్ కుమార్, ఇ.నెం. 2-5-141, భక్తపోతన వీధి, ఖమ్మం-507 003,** సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణదాత(లు) / సహపూచీదారు(లు) / హామీదారు(లు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

తనఖా ఉంచిన ఆస్థి యొక్క వివరము : ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, డోర్ నెం.16-3-22, అసిస్టెంట్ నెం. 1073167196, కౌతసుబ్బారావు స్ట్రీట్, పూర్ణానందంపేట, కర్లపాలెంవారి స్ట్రీట్ కార్నర్, సాయిబాబా గుడి దగ్గర, విస్తీర్ణం 60.43 చ||గ||ల విస్తీర్ణంలో **శ్రీమతి పి. వాణి** పేరు మీద గల (సేల్ డీడ్ నెం. 1117/2002, తేది : 25-01-2002) నివాసయోగ్యమై భవనం యావదాస్థి **యొక్క సరిహద్దులు : తూర్పు :** కౌత సుబ్బారావు స్ట్రీట్, **పడమర :** బి. రజిని గారి స్థిరాస్తి, **ఉత్తరం :** జి. శ్రీనివాస్ గారి స్థిరాస్తి, **దక్షిణం :** కర్లపాలెం వారి స్ట్రీట్.

రిజర్వు ధర **రూ|| 39,25,000/-** మరియు జమ చేయవలసిన బయానా మొత్తం**రూ|| 3,92,500/-,** ఆసక్తికలిగిన బిడ్డరు పైన తెలిపిన విధంగా వేలం మరియు తనిఖీ వివరములు మరియు తేదీ తెలుపబడినవి. మరిన్ని వివరములకు బ్రాంచి మేనేజర్ బి. రవి గారి ఫోన్ నెం. **9912183776**ను మరియు బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0803111@unionbankofindia.bank సంప్రదించగలరు.

ఇ-వేలం తేది మరియు సమయం : 24-08-2023, ఉ|| 10.00 గం||ల నుండి 4.00 గం||ల వరకు (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్ : www.mstcecommerce.com

పై స్థిరాస్థి తనిఖీ తేది మరియు సమయం : ది. 17-08-2023, ఉ|| 11.00 గం||ల నుండి 1.00 గం||ల వరకు

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసి ముందస్తు రుణభారాలు : ఏమీ లేదు. అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే ప్రొవైడ్ చేయబడిన లింక్ అనగా https://www.unionbankofindia.co.in/english/home.aspx, www.tenders.gov.in, https://ibapi.in and e-auction serice providers website i.e. ను చూడగలరు.

పేరు	యం.ఎస్.టి.సి. లిమిటెడ్
ఇ-వేలం పోర్టల్ ద్వారా	''e-B' Portal https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp
హెల్ప్‌లైన్ నెంబర్లు	MSTC HELP DESK 033-22901004 IBAPI helpdesk toll free No.18001025026/011-41106131
హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి	ibapiop@mstcecommerce.com, ibapifin@mstcecommerce.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9 (1) క్రింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకం ప్రకటన.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన రుణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడమైనది.

తేది : 05-08-2023
స్థలం : ఖమ్మం

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE COURT OF XI ADDL. DISTRICT JUDGE: GUDIVADA
A.S.No. 2 of 2022

Between:
వాకా రత్నకుమారి ...అప్పిలెంట్
అండ్
పాటిబండ్ల ఉషారాణి, భర్త రామకోటేశ్వరరావు, 57సం||, హిందూ, మర్లపాలెం, గన్నవరం గ్రామము అండ్ మండలం, కృష్ణాజిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్ అయిన పాటిబండ్ల ఉషారాణి గారి కోర్టువారి హాజరు నిమిత్తము పైన తెలియజేసిన కోర్టు వారి ముందు ది.29-09-2023 ఉదయం గం|| 10-30 ని|| కల్లా స్వయంగా గాని లేక మీ తరుపున న్యాయవాది గాని హాజరై మీ వాదన వినిపించగలరు. లేనిచో కోర్టువారు మీకు పరోక్షముగా తీర్పు యివ్వగలరు.

కోర్టు వారి అనుమతితో

వాయిదా:29-09-2023

కొణతం చంద్రశేఖర రావు,
అప్పిలెంట్ తరుపు న్యాయవాది,
బాబురావు స్ట్రీట్, కృష్ణలంక,
విజయవాడ, **విజయవాడ-13,**
ది.26-07-2023 **సెల్:9440581994**

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

<u>యం.వి.ఓ.పి. నెం. 81/2023</u>

బిట్వీన్:
మేడేపల్లి మేరీ కెంపు లత & 3 Others **-పిటిషనర్స్**
మరియు
వెనిగళ్ళ వసంతరావు @ వీర భోగ వసంతరావు & Others **-రెస్పాండెంట్స్**

<u>టు:</u>
<u>2వ రెస్పాండెంట్:</u>
చిట్టిజల్లు ప్రసాద్, తండ్రి: బుజ్జిబాబు, హిందు, మగ, వయస్సు 37 సం||లు, లారీ యజమాని, బేరింగ్ నెం. AP 37 X 5791, అడ్రస్: డోర్ నెం. 12/90, పూడివారి స్ట్రీట్, నీలామహల్ రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, యజమాని ఫోన్ నెం. 9581897555.

పై నెంబర్ గ్రంధములో మీరు 2వ రెస్పాండెంట్ అయి వున్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా, **ది. 21-08-2023వ తేదీన** పై నెంబరు గ్రంధంలో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. కావున ఆరోజు **ఉదయం గం|| 10.30 ని||లకు** స్వయంగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల సదరు పై నెంబరు గ్రంధములో మీ యొక్క పరోక్షంగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.యస్.సోమయాజి
న్యాయవాదులు, ఏలూరు
సెల్: 9885279889

IN THE COURT OF THE 6TH ADDL. DISTRICT JUDGE, KRISHNA AT MACHILIPATNAM.
I.A. No. 159/2023 in IA No. 81/22 in OS No. 104/2015

Between :
Althi Krishna Veni ... Petitioner/Plaintiff
Vs
Althi Karuna and others
... Respondents / Defendants

R11) Althi Jhansi Lakshmi, W/o Paul Jaya Kumar, Hindu, a/a 60 yrs, HOuse wife, R/o Sukarlabad, Machilipatnam.
R12) Althi Ashok Kumar, S/o Paul Jaya Kumar, Hindu, a/a 40 yrs, Employee, R/o Sukarlabad, Machilipatnam.
R13) Althi Aruna Kumar, S/o Paul Jayakumar, Hindu, a/a 35 yrs, Employee, R/o Sukarlabad, Machilipatnam.
R14) Althi Siyoni Kumari, D/o Paul Jayakumar, Hindu, a/a 37 yrs, Employee, R/o Sukarlabad, Machilipatnam.

పై నెంబరు I.A., No. 159/23 In I.A. No. 81/22 in OS No. 104/2015 రున నోటీసులు అమలు నిమిత్తం ది. 31-8-2023వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు నేరుగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల పై నెంబరున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

మచిలీపట్నం
ది.8-8-2023

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు,
న్యాయవాది, మచిలీపట్నం.
సెల్ : 9346422969

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2 అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి. నెం. 739/2023

బండి తిరుమల ... పిటీషనరు
ఎదిరి
బండి గోపాల్ వగైరాలు ... రెస్పాండెంట్స్

టు,
1వ రెస్పాండెంట్ : బండి గోపాల్, S/o నరసింహారావు, R/o డోర్ నెం. 9-6, విశ్వంభర అపార్ట్‌మెంట్స్, చంద్రమౌళినగర్, గుంటూరు.
(మోటార్ సైకిల్ రైడర్ AP16 ER 2004)
R2 :- మార్తియల్ మోటార్ సైకిల్స్ (Martial Motor Cycles) రిప్ ప్రొ: నవీన్‌రెడ్డి, R/o డోర్ నెం. 40-5-8, టిక్కిల్‌రోడ్, లబ్బీపేట, విజయవాడ, కృష్ణాజిల్లా-10.
(మోటార్ సైకిల్ ఓనర్ : AP16 ER 2004)

ఈ నెంబరు పిటీషనులో పిటీషనరు యాక్సిడెంటులో కలిగిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషనరు ఈ నెంబరు ఓ.పి.ని దాఖలు చేసినాడు. సదరు పిటీషనులో 1&2వ రెస్పాండెంట్లు ఇయన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది.16-8-2023వ తేదీకి వాయిదా వేఇసయున్నారు. కావున ఈ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోరుట్వారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదాతేది: 16-8-2023

కె.రామకృష్ణారెడ్డి,
పిటీషనరు తరఫు న్యాయవాది,
గుంటూరు.

విజయవాడ నగరపాలక సంస్థ

టెండరు - కం - బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యన్ 4-111985/2022 **తేది : 07-08-2023**

విజయవాడ నగరపాలక సంస్థ, 29వ డివిజన్, మధురానగర్ నందలి రైవస్ కాలువ బండ్ ప్రక్కన నూతనంగా నిర్మించిన కర్మల భవన ప్రాంగణమును టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షెడ్యూలు వివరములు

వ.నెం.	ప్రాంగణము పేరు	విస్తీర్ణము చ.అడుగులలో	ఆఫీసువారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ ఒక సం||నకు రూ.	ధరావత్తు (ఇఎండి) రూ.	షెడ్యూల్ ఖరీదు ఒక్కింటికి+ జి.ఎస్.టి.@ 18% రూ.	లీజుకాల పరిమితి
1.	2.	3.	4.	5.	6.	7.
1.	29వ డివిజన్, మధురానగర్ కర్మల భవనము	65'×25' = 1,625 Sft.	6,86,090/-	1,71,525/-	2,000+ 360/- =2,360/-	3 సం||లు

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాలవ్యవధి : ది.08-08-2023 నుండి 22-08-2023 వరకు ఉదయం 11.00 గం.ల నుండి సా|| 4.00 గం.ల వరకు
టెండరు దాఖలు చేయు సమయం : ది.23-08-2023 ఉదయం 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయం : ది.23-08-2023 సా|| 4.00 గం.లకు

టెండరు షెడ్యూల్ పొందుటకు, దాఖలు చేయుటకు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము : ఎస్టేట్ సెక్షన్, సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణ

గమనిక :- టెండరు తేది, సమయం, ప్రదేశం మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి పూర్తి అధికారము కలదు.

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

- కమిషనర్

9న మహాధర్నాను విజయవంతం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-అవనిగడ్డ : క్విట్ మోడీ సేవ్ ఇండియా పేరుతో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ లోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎన్జీ హోమ్ లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోహన్ రావు, ఆదిశేషు, సిఐటియు అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నపురెడ్డి నాగమణి సుశీల కోమలి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి నిర్మల పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి నాగేంద్ర ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గుర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అసంఘటితరంగా కార్మికులందరికీ పిఎఫ్ పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలు తో కూడిన సామాజిక భద్రతా పథకాలను అమలు చేయాలన సిఐటియు, ఏఐటీయూసీ, రైతు, మహిళ, పౌర సంక్షేమనాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 9న క్విట్ మోడీ సేవ్ ఇండియా, సేవ్ పబ్లిక్ సెక్టర్, సేవ్ డెమోక్రసీ అనే నినాదంతో విజయవాడ ధర్నా చౌక్ నందు జరిగే (మహా పడవ్)మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, ఏఐటియుసి మచిలీపట్నం కమిటీలు, రైతు సంఘం, ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు తిరిగి కోనేరు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి. సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలి నాయుడు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగంఫిలిప్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



బందరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



మద్యం, మత్తు పదార్థాలు నియంత్రించాలి : ఐద్వా

పెనమలూరు : ఐద్వా ఆధ్వర్యంలో హింసపై మహిళల పాదయాత్ర రాష్ట్ర జాత సోమవారం ఉయ్యూరు మీదుగా పోరంకి సెంటర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా తాడిగడప పట్టణ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ మహిళలపై జరిగే హింసకు ప్రధాన కారణం మత్తుపదార్థాలన్నారు. వాటిని దశలవారీగా నియంత్రించాలన్నారు. మణిపూర్‌లో మహిళలను అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించిన ఘటన దేశవ్యాప్తంగా ప్రజానీకాన్ని కలచివేసిందన్నారు. కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వం దీనిపై స్పందించక పోవడం దారుణమన్నారు. ఈ పోరు యాత్రలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు సత్యవతి, సిహెచ్ రమణి, జిల్లా నాయకులు కీర్తి, తాడిగడప నాయకులు పి.లక్ష్మీ, నాగమణి, లక్ష్మీప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

29న అరుణాచలంకు ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి -ఉయ్యూరు : ఉయ్యూరు డిపో నుండి అరుణాచలంకు ఈనెల 29న సూపర్ లగ్జరీ బస్సు నడుపుతుతున్నట్టు డిపో మేనేజర్ కెఎస్ఆర్కె ప్రసాద్ సోమవారం ఓప్రకటనలో తెలిపారు. రా త్రి 7గంటలకు డిపోనుండి బయలు దేరి 30 ఉదయం కాణిపాకం చేరుకుని వినాయ క దర్శన అనంతరం సాయంత్రం సిరిపురం (గోల్డెన్టెంపుల్) దర్శనం, అదేరోజు రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 31న పౌర్ణమిరోజు ఉదయం గిరిప్రదక్షణ, దర్శనా నంతరం బయలుదేరి కాంచీపురం, తిరుత్తణి కుమారస్వామి దర్శనం, కాళహస్తిలో వాయులింగేశ్వరస్వామి దర్శించుకుని 1వ తేదీ ఉయ్యూరు చేరుకుంటుందని తెలిపారు. టికెట్ ధర రూ. 3,000 అరటికెట్టు రూ.2,250, విజయవాడ నుం డి రూ.2,000, అరటికెట్టు రూ.2,175గా తెలి పారు. వివరాలకు 7382893468 సంప్రదించవచ్చన్నారు.

పెండింగ్ వేతనాలివ్వాలని ధర్నా

పెనమలూరు : పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తాడిగడప మునిసిపల్ వర్కర్లు ధర్నా నిర్వహించి కమిషనర్ ప్రకాశరావుకు వినతిపత్రం సోమవారం అందించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెలాఖరుకల్లా పెండింగ్ వేతనాలు ఇస్తామని, ఈఎస్ఐ కార్డులు, మునిసిపల్ గుర్తింప కార్డులు, కార్మికులకు ఇవ్వాల్సిన బట్టలు, సబ్బులు,కొబ్బరినూనె తదితరాలుకూడా త్వరలో ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు పెనమలూరు మండల ఉపాధ్యక్షులు ఎస్కె మస్తాన్‌వలీ, తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షురాలు యలమల సరళ, నాయకులు దుర్గారావు, వెంకటరెడ్డి, గుడువు లక్ష్మణ, బలుసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

పర్వతనేని శత జయంతి వేడుక

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణానికి ఎనలేని కషిని అందించిన పర్వతనేని జగనమోహనరావు శతజయంతిని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నడిబొడ్డున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు నాటి ముఖ్యమంత్రితో కలిసి పర్వతలేని జగన్మోహన్రావు చేసిన కషి మరువలేనిదన్నారు. రాష్టంలో ఎక్కడ లేని విధంగా ప్రాంగణం, షాపింగ్ కాంప్లెక్స్ రెండు ఉండేవిధంగా చక్కటి స్ట్రక్చర్‌తో నిర్మాణం చేయడం ఎంతో అభినందనీ యమన్నారు. అటువంటి మహనీయులను స్మరించు కుంటూ వారి ఆశయాలను మరింతగా ముందుకు తీసుకు వెళుతూ స్టేడియాన్ని అభివద్ధి చేసేందుకు కషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైకాపా రాష్ట నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-ఘంటసాల : విద్యుత్ చౌర్య సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఘంటసాల మండలంలో విద్యుత్ వినియోగదారులు, గహాలు, వాణిజ్య సముదాయాలు, ఆక్వా చెరువులపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 35 బందాలుగా ఏర్పడి 1940 గహ సర్వీసులు, 118 వాణిజ్య సముదాయాలు, 22 ఆక్వా సర్వీసులను తనిఖీ చేశారు. వారిలో 298 సర్వీసులకు అదనపు లోడు (428 కెడబ్ల్యూ) రూ.9.77,000 విధించటం జరిగిందని అధికారులు తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లైతే ఫోన్ నెంబర్లు 9440812362, 9440812363, 8331014951కు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ తనిఖీల్లో ఉయ్యూరు ఈఈ కష్ణా నాయక్, ఉయ్యూరు డిఈఈ ఎం.వి.వి.రామకష్ణ. చల్లపల్లి ఈఈ పి.శివనాగేశ్వ రరావు, అవనిగడ్డ డిఈఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఘంటసాల ఏఈ పి.రవికుమార్, ఉయ్యురు డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని పాగోలులో కుల ధవీకరణ సర్టిఫికెట్ల కోసం దశాబ్దా లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ మాస్టిన్ కులస్తుల కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరైనట్లు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మచిలీపట్నం ఆర్డీఓ కిషోర్ కషితో 38 మందికి కుల ధవీకరణ పత్రాలు మంజూరు అయినట్లు వివరించారు. సోమవారంస్థానిక పంచాయతీ కార్యాలయంలో జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ తోట శ్రీనివాసరావు లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో రాజులపాటి శివప్రసాద్, పంచాయతీ ఈఓ ఆకుల సాంబశివరావు, వీఆర్వో జయరాం పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌కు సహకరించాలి : ఆర్‌డిఓ



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం జులై 21 నుండి ఆగస్టు 21 వరకు అనగా నెలరోజులపాటు ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ జరుగు తుందని బందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ కిషోర్ తెలిపారు. సోమవారం ఆర్డిఓ ఆయన చాంబర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో 62 వేల గహాల్లో 1,87, వేల మంది ఓటర్లు ఉన్నారని కాబట్టి నెలరోజులపాటు జరిగే ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియను ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు సద్వినియోగం చేసుకొని ఈ వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిఎల్ఓ లు జాబితా పరిశీలనకు వచ్చినప్పుడు తమ ఓటు ఉందో లేదో ప్రజలు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని లేదంటే వారి ద్వారా ఓటు చేర్పునకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు . ఏవైనా సందేహాలు ,అనుమానాలు ఉంటే తన దష్టి కి తీసుకురావాలన్నారు. తనకు ఫోన్ చేసిన,మెసేజ్ పెట్టిన సమస్య పరిష్కారానికి కషి చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు క్షుణ్ణంగా పరిశీలించుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన మెడికల్ షాప్ యజమాని శ్రీమన్నారాయణ కుమారుడు పోతరాజు సత్య గోపాల్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న చైల్డ్ హుడ్ గ్రూపు సభ్యులు ఆ కుటుంబ వద్దకు వెళ్లి బాధితులను పరామర్శించి గ్రూప్ తరపున వైద్య ఖర్చుల నిమిత్తం రూఫ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మతి శ్రీనివాసరావు, సభ్యులు అలపర్తి గోపాలకష్ణ, అన్నపురెడ్డి కష్ణ, యా సం శోభన్ బాబు, గరికపాటి వెంకటకష్ణ తదితరులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న విద్యార్థులు

సామాజిక సేవలో విద్యార్థులు

ప్రజాశక్తి-గన్నవరం : సామాజిక సేవలో తాము ఎప్పుడు ముందుంటాం అని పీ.వీ.పీ సిద్దార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి చెందిన విద్యార్థి బందం నాయకుడు తురుపాటి జ్ఞాన తేజ పేర్కొన్నారు. గన్నవరం లోని జెడ్పీహెచ్ స్కూల్ క్రీడా మైదానంలో సామాజిక సేవ లో బాగంగా క్రీడా మైదానం అవరణలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణం, వాతావరణం అందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలన్నారు.అందుకు అధికారులు సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విరివిగా మొక్కలు పెంచితే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చున్నారు. గుత్తా జయంద్ర,చిల్లపల్లి మోహిత్ మణికంఠ, తురుపాటి జ్ఞాన తేజ, గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు,దేవరపల్లి విక్టర్ బాబు,పి.డి. డి.యన్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్



నులిపురుగుల నివారణ గోడపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డి లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించా లన్నారు. ఒకవైపు రైతులు ఇబ్బంది పడుతుంటే క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు స్పందన కార్యక్రమానికి రాకపోవడం సరైనది కాదని హెచ్చరిస్తూ ఇకపై పునరావతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ డిడి మనోహర్ కు కలెక్టర్ సూచించారు. మొత్తం 185 అర్జీలు స్వీకరించారు. .

అంధులకు నియామకపత్రాలుఅందజేత : రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో వయోజన వద్దులు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు అంధులకు నియామక పత్రాలు అందజేశారు.

నులిపురుగుల నివారణ ముమ్మరంగా చేపట్టాలి : ఈనెల 10వ తేదీ నుండి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్న జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఆర్ డి ఓ ఐ కిషోర్, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా విజయవంతం

కలెక్టర్ ఢిల్లీరావుకు సామూహిక రాయభారంతో వినతిపత్రాలు


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాశీనాథ్, నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ : మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ విజయవాడ నగరంలోని వందలాది మంది మునిసిపల్ కార్మికులు సోమవారం నిర్వహించిన ధర్నాతో ధర్నా చౌక్ కిటకిటలాడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు చేసిన నినాదాలు దద్దరిల్లాయి. మున్సిపల్ కార్మికులందరినీ (పారిశుధ్య కార్మికులను, వాటర్ డ్రైనేజీ ,వెహికల్ డిపో, పార్కు, మార్ఫింగ్, మలేరియా, సిల్ట్) పర్మినెంట్ చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మునిసిపల్ కార్మికులు ఉదయం పనులు బంద్ చేసి ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళా కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో ఉన్న జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుకు వివిధ సెక్షన్ల నుంచి సామూహిక రాయబారంతో నాయకులు వినతి పత్రాలను అందజేశారు. ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నా కార్యక్రమానికి యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మునిసిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చి, దానినిఅమలు చేయకుండా మోసం చేశాడని, ఇటువంటి పరిస్థితుల్లో అందరినీ కలుపుకొని కార్మికులు ప్రభుత్వానికి కనువిప్పుకల్గే విధంగా తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగానే ఈ నెల 17న ఛలో విజయవాడకు పిలుపునివ్వడం జరిగిందని, పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని కోరారు. రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి నేడు నోరు మెదపడం లేదని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి తన అధికారాన్ని పదిలం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారని దుయ్యబట్టారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురపాటి బాబూరావు మాట్లాడుతూ... మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తన కుర్చీ ఊడుతుందని హెచ్చరించారు. వివిధ విభాగాల కార్మికులకు నాలుగేళ్లలో నయా పైసా జీతం పెంచలేదని, కార్మికులకు నెలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థలో మునిసిపల్ కార్మికులతో ప్రమాదకరమైన పనులు చేయిస్తూ మృతి చెందితే రూ.ఐదు నుంచి పది లక్షల వరకు అధికార వైసిపి, అధికారులు వెలకట్టి చెల్లించడం అత్యంత దారుణమని అన్నారు. రూ.25 లక్షల వరకు ప్రమాద బీమా చెల్లించాలని, ప్రీమియం సొమ్ము కూడా విఎంసినే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్‌శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగరాలు, మునిసిపాలిటీల్లో 80 రకాల సేవలను ఉద్యోగులు, కార్మికులు అందిస్తున్నారన్నారు. కనీసం వారానికి ఒక పూర్తి రోజు కూడా సెలవు ఇవ్వటం లేదన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కమల మాట్లాడుతూ... పని ప్రదేశాల్లో మహిళా కార్మికులపై లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని, వెంటనే అంతర్గత ఫిర్యాధుల కమిటీలను ఏర్పాటు చేసి, వాటిల్లో కార్మికులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్, నాయకులు టి.ప్రవీణ్, తిరుపతమ్మ, లక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్టీఫెన్ బాబు, దాసు, కష్ణవేణి, బుజ్జి, మార్తమ్మ, వెంకటరమణ, శ్రీను, బ్రహ్మయ్య, నరేంద్ర, జైపాల్, మహేష్ ,వేణు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



మైలవరంలో...



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - మైలవరం : పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్లుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. జి.కొండూరు ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం పంచాయతీ కార్మికులతో నిరసన తెలిపి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒ అనురాధ, ఎంపిపి లక్ష్మీ తిరుపతమ్మలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షురాలు ప్రశాంతి, రైతు సంఘం మండల కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, వివిధ పంచాయతీల గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కంచికచర్ల : కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు, ఉద్యోగ భద్రత, కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ పి.శంకర బాబు, ఎంపిడిఒ కె.బాల శంకరరావుకు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ శాఖలో ఎసిబి దాడులు


పట్టుబడిన ఎఇ, జూనియర్ అసిస్టెంట్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎపిఎస్‌పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంపై విజయవాడ ఏసీబీ అడిషనల్ ఎస్పి స్నేహిత ఆధ్వర్యంలో ఏసీబీ బృందం దాడులు నిర్వహించింది. విద్యుత్ ఎఇ జి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ గోపీనాథ్‌లను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఎఇ త్రీ ఫేజ్ మీటర్ కనెక్షన్‌కి ఒక వ్యక్తి నుండి 50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. వీరిని రిమాండ్‌కి పంపనున్నట్లు సమాచారం.

అలజడి సృష్టించడం చంద్రబాబుకు తగదు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సష్టించడం చంద్రబాబుకు తగదని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి హితవు పలికారు. తిరువూరులోని తన కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ మీ పాలనలో ఏం ప్రాజెక్టులు నిర్మించావో చెప్పాలని చంద్రబాబును ప్రశ్నించారు. జడ్పీటీసీ సభ్యులు యరమల రామచంద్రా రెడ్డి, భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, కౌన్సిలర్ తంగి రాల వెంకటరెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ పాల్గొన్నారు..

పత్తి పంటపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : పత్తి పంటకు తొలిదశలో ఆశించే పేనుబంక ఈ మధ్యకాలంలో కాయలు ఏర్పడిన తర్వాత కూడా కనబడటం జరుగుతుందనీ, దీన్ని సకాలంలో గుర్తించి నివారణా చర్యలు తీసుకోవాలని మండలంలోని ముష్టికుంట రైతు భరోసా కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు రైతులకు తెలిపారు. ఆకులు అడుగు భాగాన లేక కొమ్మ చిగుళ్లపై పసుపు లేక గోధుమ రంగు కలిగిన పురుగులు గుంపులుగా చేరి ఆకుల నుండి రసాన్ని పీలుస్తుంటా యన్నారు. ఇవి మొదట చిగురాకులను ఆశించి తర్వాత మిగతా మొక్క భాగాలకు వ్యాపిస్తా యన్నారు. పేను బంక ఆశించిన మొక్కలు ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి ఆకుల అడుగు వైపు దోనెలాగా ముడుచుకుని ఉంటాయని. ఈపెనుబంకా పురుగు, తేనె వంటి జిగురు పదార్థాన్ని విసర్జిస్తాయని, తేనే పదార్థం సోకిన ఆకులన్నీ మెరుస్తూ ఉంటాయని రైతులకు వివరించారు.

ఆసరా నిధుల కోసం మహిళల ఆందోళన


ధర్నా చేస్తున్న మహిళలు...

ప్రజాశక్తి - కంచికచర్ల : డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద ప్రభుత్వం అందజేసిన రాయితీ నిధులను జమ చేయాలని డిమాండ్ చేస్తూ డ్వాక్రా మహిళలు స్థానిక వెలుగు కార్యాలయం వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. నాలుగు నెలలుగా అధికారుల చుట్టూ కార్యాలయాలకు తిరుగుతున్నా పట్టించుకోక పోవటంతో గని ఆత్కూరుకు చెందిన బాధిత డ్వాక్రా మహిళలు పురుగు మందు డబ్బాలు పట్టుకొని వెలుగు కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శ్రీరామ గ్రూపుకు చెందిన 12 మంది సభ్యులకు మొదట రెండవ విడత ఆసరా నిధులు తమ ఖాతాలలో జమ అయ్యాయని మూడో విడత ఆసరా సొమ్ములు ఇంతవరకు జమ కాలేదని పలుమార్లు సిసి, ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో ధర్నాకు దిగినట్లు మహిళలు పేర్కొన్నారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓ నిరుపేద కుటుంబానికి దీవెన ఫౌండేషన్ ఆర్థికసాయం అందజేసి తమ ధాతృత్వం చాటుకుంది. వివరాల్లోకి వెళ్తే ప్రమాదవశాత్తు భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో నిస్సహాయ స్థితిలో ఉన్న భవాని సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా సోమవారం దీవెన ఫౌండేషన్, విజయవాడ సిటీ పోలీస్‌వారి తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయంను గ్రూప్ సభ్యులు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ ఇమ్రాన్ ఖాన్, శ్రీకాంత్ వారి ఇంటికి వెళ్లి సహాయం అందజేశారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



వర్క్‌షాప్‌లో పాల్గొన్న పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాలనీ, జక్కంపూడి కాలనీలోని వైఎస్ఆర్ కాలనీ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సంఘ సభ్యులకు వర్కుషాప్ నిర్వహించారు. సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు, మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, అంతేకాక మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలైపోతున్నారన్నారు. సరైన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చుని, మత్తు పదార్థాల వలన విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోంది అని అన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, కౌన్సెలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని సూచించారు. అనంతరం నవజీవన్ బాల భవన్ సైకాలజిస్టు జి.అనూష మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా కీడు ఎక్కువగా చేస్తుందని, మత్తు పదార్థాలు మనకి ప్రస్తుత కాలంలో అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉంటున్నాయని, వ్యక్తుల్లో ఒంటరితనం, డిప్రెషన్‌కు సోషల్ మీడియా కారణమవుతుందని అన్నారు. తద్వారా అనేక మందిలో నిద్రలేమికి కారణమవుతుందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయన్నారు. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావచ్చన్నారు. నూజివీడు మండలం పొనసనిపల్లిలో ఈ చికిత్స అందించేందుకు బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉంటుందని ఇలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువతకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9490492020, అని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ కాలనీ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎన్. శాంతికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చాలా మంది మానసిక ఒత్తిడికి గురై డ్రగ్స్‌కు బానిసలై జీవితాన్ని వథా చేసుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో విద్యార్థులు, యువతను రక్షించాలని, ఈ వర్కుషాప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నవజీవన్ బాల భవన్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్.జాకబ్ రాజు, బి.దేవ లక్ష్మి, వైఎస్ఆర్ కాలనీ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సెక్రటరీ కె.పాపన్న, ఎం.జాషువా, చర్చి పాస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు సాంబశివరావు మృతికి సంతాపం


సాంబశివరావు భౌతికదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పిస్తున్న నాయకులు డి.వి. కృష్ణ, సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్‌కు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సాంబశివరావు అనారోగ్యంతో ఆదివారం రాత్రి బంగారయ్య కొట్టు సెంటర్ ఈద్గా రోడ్డులో ఉన్న వారి నివాసంలో మృతిచెందారు. సమాచారం అందుకున్న సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం ఎన్టీఆర్ జిల్లాల కార్యదర్శి డి.వి.కృష్ణ, మంగళగిరి సిపిఎం నాయకులు జెవి.రాఘవులు, ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు గాదె ఆదిలక్ష్మి, కుండనాల శేషుమణి, 48 డివిజన్ పార్టీ కార్యదర్శి ఎస్.కె చిన్న బాబు, మాజీ కార్పొరేటర్ పిళ్ళా రాంబాబు. విక్రమ్ లక్ష్మి తదితరులు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి, సిపిఎం పార్టీ జెండాను కప్పి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.వి. కృష్ణ మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో జన్మించి, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ యువజన సంఘం నాయకులుగా, చేనేత కార్మిక సంఘం బాధ్యతలు నిర్వహించి ప్రజా కళాకారుడిగా ఆర్టిస్టుగా 1964 సిపిఎం ఏర్పడిన నాఇనుండి సుందరయ్య స్ఫూర్తితో సిపిఎం నిర్వహించిన ప్రజా పోరాటాల ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. బంధుమిత్రుల నడుమ ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.